పూరికల్యాణి రాగము 52 వ మేళకర్త జన్యము చాపుతాళము

ప. నిన్ను వినాగా మఱి దిక్కెవరున్నారు
నిఖిలలోకజనని నన్ను బ్రోచుటకు ||నిన్ను

అ. పన్నగభూషణుడైన కాంచి ఏకామ్ర
పతి మనోహారిణి శ్రీ కామాక్షి ||నిన్ను

చ. పరమలోభులను పొగడి పొగడి యతి
పామరుడై తిరిగి తిరిగి వేసారి
స్థిరము లేక అతిచపలుడైతి నా
చింతదీర్చి వేగమే బ్రోచుటకు ||నిన్ను

చ|| ఇలను నీవలెనే, గలద నీమహిమ
ఎంతని యోచింప యెవరి తరమమ్మ
పలుక వశమా ఆదిశేషునికైనను
పతితపావని నన్ను బ్రోచుటకు ||నిన్ను

చ|| తామసంబిటుల సేయ రాదికను
తల్లి నా మొఱవినరాదా దయలేదా
కామితార్థ ఫలదాయకి లలిత
శ్యామకృష్ణసోదరి కౌమారి ||నిన్ను